జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

బుధ వారం
13.04.2022
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-50
పేజీలు - 4 వెల రూ. 5

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

aksharavelugudaily@gmail.com

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# తెలంగాణ రైతులకు శుభవార్త

- దేశంలో మత విద్వేషాలు రగిలిస్తున్న బిజెపి
- శ్రీరామనవమి అల్లర్లు బిజెపి కుట్రలో భాగమే
- ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే ఇలా జరుగుతోంది
- ఇలా అయితే దేశం వందేళ్లు వెనక్కి పోతుంది
- కార్పోరేట్ గద్దలను పెంచి పోషిస్తున్న కేంద్రం
- బ్యాంకులు లూటీచేసినపోయిన వారికి స్వేచ్ఛ
- వారిని అరెస్ట్ చేయకుండా అడ్డుపడ్డ పెద్దలు
- త్వరలోనే వీరి బండారం బయటపెడతా
- పీయూష్ గోయల్‌కు మెదడు లేదంటు ఘాటు వ్యాఖ్యలు
- హిట్లర్,ముస్సోలిని లాంటి నియంతలే కనుమరుగయ్యారు
- మిడియా సమావేశంలో సిఎం కెసిఆర్ విమర్శలు

- యాసంగి ధాన్యం మొత్తం కొనుగోళ్లకు నిర్ణయం
- గతంలో లాగా గ్రామాల వారీగా కొనుగోలు కేంద్రాలు
- క్వింటాల్ ధాన్యానికి రూ.1960 చొప్పన కొనుగోలు
- 111 జీవో ఎత్తి వేస్తూ కేబినేట్ కీలక నిర్ణయం
- మరో 6 ప్రైవేట్ యూనివర్సిటీలకు ఆమోదం
- శంశాబాద్ ఎయిర్‌పోర్టు విస్తరణకు ఆమోదం
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన సిఎం కెసిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** రాష్ట్ర రైతులకు సీఎం కేసీఆర్ శుభవార్త చెప్పారు. యాసంగిలో ధాన్యం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నిర్ణయించిందన్నారు. ధాన్యం కొనుగోలుపై సాధ్యాసాధ్యాలపై కేబినెట్ భేటీలో చర్చించిన మంత్రులు.. చివరకు ప్రభుత్వమే కొనాలని నిర్ణయానికి వచ్చారు. రాష్ట్ర కేబినెట్ సమావేశం అనంతరం కెసిఆర్ మిడియాతో మాట్లాడారు. ధాన్యం సేకరణ, కేంద్రం తీరుపై ఆయన చాలా ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో ఎంత దిగుబడి వచ్చినా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని వెల్లడించారు. క్వింటాల్ ధాన్యానికి రూ.1960 చొప్పన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రతి ఊరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవద్దని కూడా సూచించారు. ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సిఎస్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తున్నట్లు కూడా చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు సంక్షేమ చర్యల వల్ల తెలంగాణలో సమృద్ధిగా పంటలు పండాయని, రైతాంగం సుఖంగా వుందని కెసిఆర్ అన్నారు. తమ చర్యల వల్ల ఒక కోటి ఎకరాల పంట విస్తీర్ణం పెరిగిందని, అందుకే పంటలు బాగా పండాయని వివరించారు. అయితే కేంద్రంలో పూర్తి స్థాయిలో రైతు వ్యతిరేక ప్రభుత్వం వుందని, ఇది భారత రైతాంగ దురదృష్టమని విరుచుకుపడ్డారు. 13 నెలల పాటు రైతాంగం ఢిల్లీలో ధర్నాకు దిగాయని, చివరికి కేంద్రం దిగివచ్చి, ప్రధాని మోదీ ఆ చట్టాలను రద్దు చేశారని గుర్తు చేశారు. ఇంత దిక్కుమాలిన, దరిద్రపు గొట్టు ప్రభుత్వం కేంద్రంలో వుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ ఘట్టాలన్నింటికీ దేశ ప్రజలే ప్రత్యక్ష సాక్ష్యులని, అదంతా ఓ చరిత్ర అన్నారు. ఉద్యమాలు చేస్తున్న సమయంలో రైతులను మోదీ ప్రభుత్వం అనేక రకాలుగా తూలనాడారని, ఉగ్రవాదులుగా అభివర్ణించారని కేసీఆర్ మండిపడ్డారు. దేశంలోని వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్లకు అప్పగించాలని ఓ బలమైన కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తోందని, దాన్ని దృష్టిలో పెట్టుకొనే వ్యవసాయ రంగాన్ని కేంద్రం కుదేలు చేస్తోందని కేసీఆర్ దుయ్యబట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేస్తామని బీజేపీ ఎన్నికల హామీలో పెట్టారని, అయినా దానిని అమలు చేయరని ఎద్దేవా చేశారు. వీటన్నింటితో పాటు ఎరువుల ధరలు కూడా పెంచారని మండిపడ్డారు. తాజా పార్లమెంట్ సమావేశాల్లో తమకు అవసరమైన బిల్లులను పాస్ చేయించుకున్నారే తప్పించి, రైతులకు అవసరమైన వాటిని మాత్రం ముట్టుకోలేదని మండిపడ్డారు.ఇకపోతే త్వరలోనే హైదరాబాద్‌లో దేశ రైతాంగ ప్రతనిధులు, రైతు సంఘాల 2

**కేబినేట్ భేటీ అనంతరం మిడియాతో మాట్లాడుతూ..**

దేశంలో మతచిచ్చురగిల్చి లబ్ది పొందాలని బిజెపి చూస్తోందని, ప్రశాంత వాతావరణానికి భంగంకలిగిస్తోందని ముఖ్యమంత్రి కెసిఆర్ తీవ్రంగా హెచ్చరించారు. దీనివల్ల దేశంమరో వందేళ్లు వెనక్కిపోతుందన్నారు. ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా జరిగిన అల్లర్లను ప్రస్తావిస్తూ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లోనే ఈ గొడవలు సాగాయని గుర్తించాల న్నారు. బిజెపి తీరును యువత, మేధావులు గుర్తించి అప్రమత్తం కావాల న్నారు. లేకుంటే దేశం మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. కేబినేట్ భేటీ అనంతరం మిడియాతో మాట్లాడుతూ దేశంలో మతవిద్వేషాలకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాశ్మీర్ ఫైల్స్, పుల్వామా ఇలా అంటూ ఉదాహరించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాల్లోనే శ్రీరామనవమి సందర్భంగా రాళ్లు రువ్వడం, మతఘర్షణలు జరిగాయని, రాజకీయ లబ్ది కోసం చూస్తున్నారంటూ విమర్శించారు.సిలికాన్ వ్యాలీగా పేరున్న బెంగళూరును.. హిజాబ్ అంశంతో ప్రపంచస్థాయిలో బద్నాం చేశారని సీఎం కేసీఆర్ అన్నారు. మత పిచ్చితో దేశం ఛిన్నభిన్నమైతే సంబాలించుకోవడానికి వందల ఏళ్లు పడుతుందని, అతి భారీ మూల్యం దేశం చెల్లించాల్సి వస్తుందని, ఉన్మాదుల చేతులో మేధావులు, యువత పడితే వెనక్కి వెళ్లిపోతుందని, భారత్ బుద్ధి జీవుల దేశంగా విరజిల్లాలని కోరుకుంటున్నట్లు సీఎం కేసీఆర్ చెప్పారు. నియంతలెందరో చరిత్ర నుంచి కనుమరుగు అయ్యారని కేంద్రంలో ఉన్నవాళ్లు గుర్తించాలని, హిట్లర్, పెపోలియన్,ముస్సోలిన్ కంటే వీరు గొప్పవారు కాదని అన్నారు. రైతులకు 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, బీజేపీ పాలిత రాష్ట్రంలో ఎక్కడా ఇది జరగట్లేదని అన్నారు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు. కేబినెట్ కీలక నిర్ణయాలు ప్రకటించిన అనంతరం.. రైతు వ్యతిరేక విధానాలు పాటిస్తోందంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఏకీపారేశారు. కేంద్రంలో దిక్కుమాలిన ప్రభుత్వం అధికారంలో ఉందని, రైతుల ఉద్యమంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, చివరకు సాక్షాత్తూ ప్రధానే రైతులకు క్షమాపణలు చెప్పారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. మంగళవారం కేబినెట్ భేటీ అనంతరం ఆయన ప్రగతి భవన్ నుంచి మిడియాతో మాట్లాడారు. పనికి మాలిన విద్యుత్ సంస్కరణలు ప్రవేశపెట్టారని, ఎరువుల ధరలను విపరీతంగా పెంచేశారని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ధాన్యం కొనుగోలు చేయమంటే 2




*మత పిచ్చితో దేశం ఛిన్నభిన్నమైతే సంబాలించుకోవడానికి వందల ఏళ్లు పడుతుంది, అతి భారీ మూల్యం దేశం చెల్లించాల్సి వస్తుంది, ఉన్మాదుల చేతులో మేధావులు, యువత పడితే వెనక్కి వెళ్లిపోతుందని, భారత్ బుద్ధి జీవుల దేశంగా విరజిల్లాలని కోరుకుంటున్నా...*

*-ముఖ్యమంత్రి కేసీఆర్*

## ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వివాదాస్పద వ్యాఖ్యలు

### నేటికి తీర్పును వాయిదా వేసిన కోర్టు



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** ఎమ్ఐఎమ్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వివాదాస్పద వ్యాఖ్యల కేసులో నాంపల్లి కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది. నిర్మల్ జిల్లాలో పదేళ్ల కింద అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదం అయ్యాయి. దీనిపై ప్రసంగంపై ఐపీసీ 120 బీ, 153 ఏ, 295, 298, 188 సెక్షన్ల కింద పోలీసులు సుమోటోగా కేసులు పెట్టారు. ఈ కేసులో అరెస్టయిన అక్బరుద్దీన్.. 40 రోజుల పాటు జైల్లో శిక్ష అనుభవించారు. ఇదే కాదు, ఆదిలాబాద్ లో హిందూ దేవతల మీద అప్పట్లో అక్బరుద్దీన్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు కేసులకు సంబంధించి నిర్మల్ లో మొదటగా నమోదైన ఈఎఫ్ఐ ను మాత్రమే మెయిన్ కేస్ గా భావించి నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో విచారణ చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన నాంపల్లి కోర్టు.. తీర్పును రేపటికి వాయిదా వేసింది. కాగా, ఈ కేసులో ఇవాళ తీర్పు రానున్న నేపథ్యంలో.. పాతబస్తీలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కానీ కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది.

## న్యూయార్క్‌లో కాల్పులు అలజడి




**వాషింగ్టన్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** అమెరికాలోని న్యూయార్క్‌లో కాల్పులు కలకలం రేపాయి. ఈ తరుణంలో బ్రూక్లిన్ సబ్ వే స్టేషన్ లో అగంతకుడు జరిపిన కాల్పుల్లో 16 మంది గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు అధికారులు తెలిపారు. నిఘా సంస్థలు తక్షణ దర్యాప్తులో భాగంగా ఒంటరిగా ఉన్న వ్యక్తి దారుణానికి పాల్పడ్డాడని, నిందితుడిని కనుగొనడానికి దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో భయానక దృశ్యాలు వెలుబడ్డాయని అధికారులు తెలిపారు. ఈ కాల్పులతో రైలు సర్వీస్‌లను గంట పాటు నిలిపివేసినట్లు చెప్పారు. సంఘటన స్థలంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని వెల్లడించారు. ఈ ఘటనపై అధ్యక్షుడు బైడెన్ విచారం వ్యక్తం చేశారు. న్యూయార్క్ మేయర్‌తో వైట్ హౌజ్ అధికారులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరమైన సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు

## రూ. 6150 కోట్లతో జిహెచ్ఎంసి వార్షిక బడ్జెట్

- రెవెన్యూ ఆదాయం రూ.3434 కోట్లు
- రెవెన్యూ మిగులు రూ.634 కోట్లుగా
- రసాభాసాగా బడ్జెట్ సమావేశం
- పరస్పర విమర్శలతో పలుమార్లు వాయిదా




**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** జీహెచ్ఎంసీ కౌన్సిల్ భేటీ రసాభాసగా సాగింది. కౌన్సిల్ సమావేశంలో అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. హైదరాబాద్ నగర అభివృద్ధి, మౌలిక 2

## ధాన్యంపై రైతులను దగా చేస్తున్న కెసిఆర్

### బిజెపిపై విమర్శలను తిప్పి కొట్టిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- బాయిల్డ్ రైస్ కొనమని చెప్పినా కావాలనే యాగీ
- కేంద్రంపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు
- కుటుంబం కోసమే కెసిఆర్ ధర్నా డ్రామాలు
- బియ్యం ఇచ్చి... నూకల ఖర్చు రాష్ట్రమే భరించాలి
- టిఆర్ఎస్‌లో భూకంపం రాకుండా చూసుకోవాలని హితవు
- కెసిఆర్ ఇచ్చిన హామీల వీడియో క్లిప్పుల ప్రదర్శన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర ప్రభుత్వంపై నెపం వేస్తూ..సిఎం కెసిఆర్ కావాలనే రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో బాయిల్డ్ రైస్‌ను ఎవరూ తినడం లేదనిఇ కేంద్రం సేకరణ ఆపేస్తే..వాటినే సరఫరా చేస్తామని చెప్పడం దారుణమని అన్నారు. రైతుల విషయంలో కెసిఆర్ రాజకీయం చేయడం ఎందుకని అంటూ ఆయన హితవు పలికారు. టీఆర్ఎస్ కేంద్రంపై చేసే దుష్ప్రచారాలను రైతులు నమ్మలేదంటూ.. కేసీఆర్ మాట్లాడిన వీడియోలను కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో చూపించారు. కేంద్రం మొండి వైఖరి అవలంబిస్తోందని ఆరోపిస్తూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో టీఆర్ఎస్ నేతలు దేశ రాజధాని ఢిల్లీలో ధాన్యం కొనుగోలు చేయాలంటూ నిరసనలు తెలిపారు. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఉప్పుడు బియ్యంగా మార్చకుండా కేంద్రానికి బియ్యం ఇయ్యండని, నూకల చార్జీ మీరు భరించండని చెప్పినా అర్థంచేసుకోవడం లేదన్నారు. నూకల వల్ల వచ్చే నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా.. నూకల వల్ల వచ్చే చాలా తక్కువ నష్టం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు. సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని ఆయన ఆయన 2

## పార్టీ కోసం పనిచేసే వారికే టిక్కెట్లు

- వ్యక్తిగత ప్రయోజనాలు ఆశిస్తే రావు
- తన టిక్కెట్‌కే తాను గ్యారెంటీ కాదు
- బిజెపిలో కేంద్ర కమిటీ మేరకు నిర్ణయాలు
- ఎంబిసిలకు బడ్జెట్‌లో కెసిఆర్ మొండిచేయి
- వేయికోట్లు కేటాయిస్తానని చెప్పి మొండిచేయి
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** పార్టీ కోసం కష్ట పడిన వారికే ఎన్నికల్లో టికెట్లు, వ్యక్తుల కోసం పనిచేసేవారికి టికెట్లు రావని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పాదయాత్ర ముందు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం 2

## వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలి

- లేకుంటే మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం
- పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ధాన్యం కొనుగోలుపై ప్రభుతం ఒక నిర్ణయం తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... 24 గంటలలో రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 2

## రష్యా ఉక్రెయిన్ యుద్ధంతో ఆందోళనకర పరిస్థితులు

- మోడీ, బైడన్ వర్చువల్ సమావేశంలో ప్రధానంగా చర్చ
- రష్యాతో మరింత సన్నిహతంగా ఉండరాదన్న పరోక్ష హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** రష్యా -ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో.. మరోమారు అమెరికా భారత్‌ను నిలువరించేయత్నాలకుదిగింది. ఆయిల్ కొనకుండా, ఆయుధాలు సేకరించకుండా సున్నితంగా హెచ్చరించింది. సోమవారం ప్రధాని మోడీ, అమెరికా 2

## ఎంపి ఆర్వింద్ ఇంటి ముందు ఉద్రిక్తత

- పెర్కిట్‌లో ధాన్యం పోసి రైతుల నిరసన
- ధాన్యం కొనాల్సిందే అంటూ నినాదాలు



**నిజామాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** ధాన్యం సేకరణపై టిఆర్ఎస్ చేపట్టిన ఆందోళన కీలక మలుపు తిరిగింది. నిజామాబాద్ జిల్లాలో బీజేపీ ఎంపీ అరవింద్ ఇంటిని రైతులు ముట్టడించారు. పెర్కిట్‌లోని అరవింద్ ఇంటి వద్దకు ఇవాళ ఉదయం రైతులు ధాన్యంతో చేరుకున్నారు. ఆయన 2

## సీరమ్స్ 200 కోట్ల పెట్టుబడి

### అభినందించిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):** హైదరాబాద్‌లో భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్(బీవీఎస్) సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. జీనోమ్ వ్యాలీలో రూ. 200 కోట్లతో టీకాల తయారీ కేంద్రాన్ని బీఎస్‌వీ గ్లోబస్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ సంజీవ్ నావన్ గుల్.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి ప్రకటించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చినందుకు ఎండీ సంజీవ్ నావన్ గుల్‌కు కేటీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్యతో ప్రపంచంలోనే వ్యాక్సిన్ హబ్‌గా హైదరాబాద్ నగరం తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సంపాదకీయం

## రాజకీయ పార్టీల నాలుగు స్తంభాలాట !

ధాన్యం కొనుగోళ్ల విషయంలో తెలంగాణలో జరుగుతున్న ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదదుకునే విధానంలా లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, కేంద్రం, టిఆర్ఎస్ నలుగురు కలసి నాలుగు స్తంభాలాట ఆడుతున్నాయి. దీనిని ప్రజలు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసా లకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. కోటి ఎకరాల మాగాణం మా తెలంగాణ అని నినదించిన కెసిఆర్..ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో చేస్తున్న పోరాటం రైతులకు మద్దతుగా చేస్తున్న ట్లుగా లేదు. కేంద్రంపై రాజకీయ పోరాటంగానే ఉంది. కేంద్రాన్ని విభేదించిన తరుణంలోనే బిజెపితో అమీతుమీకి దిగారు. ధాన్యం సేకరణను సాకుగా తీసుకుని పోరాటాలను చేపట్టారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తొలుత ధర్నాచేపట్టారు. సోమవారం ఢిల్లీలో ధర్నాతో పతాకస్థాయికి తీసుకుని వెళ్లారు. రాజకీయ వ్యూహ కర్తగా చెప్పుకుంటున్న ప్రశాంత్ కిశోర్ తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఇలాంటి వెధవ సలహాలు ఇచ్చి సమస్యలను రాజేస్తున్నారు. కెసిఆర్‌కు ఆయన ఇచ్చిన సలహా కారణంగానే ఇంతగా దుమారం రేగుతోంది. నిజానికి కేంద్రం తీరు ఏ మాత్రం సరిగా లేదు. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో అసమర్థ పాలన చేస్తున్న ప్రధాని మోడీ కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకదానికే కష్టపడుతున్నా రు. పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు. నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజ నాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. ఢిల్లీ ధర్నాలో 24 గంటల డెడ్‌లైన్ విధించిన కెసిఆర్‌కు కేంద్రం నుంచి వెంటనే సమాధానం వచ్చింది. తెలంగాణ పట్ల ఎలాంటి వివక్ష చూప దం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమం తటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపింది. దీనికి సంబంధించి టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సుధాంశు పాండే పేర్కొన్నారు. తెలంగాణలో యాసంగి ధాన్యం కొనాల్సిందేనంటూ సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఢిల్లీలో దీక్ష చేపట్టిన నేపథ్యంలో సుధాంశు పాండే మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని చెప్పారు. తెలంగాణ అవస రాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. నిజానికి ఇన్నాళ్లు ఏటా యాసంగిలో పండిన పంటను బాయిల్డ్ రైస్‌గా మార్చి ఎఫ్‌సీఐకి అప్పగిస్తోంది. అదే పంజాబ్ అయితే ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే వరి పండించి బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నది. రబీలో గోధుమలను పండిస్తోంది. పంజాబ్ నుంచి కేంద్రం బాయిల్డ్ రైస్ తీసుకోవడం లేదు. ఆ రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరకు ధాన్యం సేకరిస్తోంది. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని సుధాంశు పాండే తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుందన్నారు. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోందన్నారు. దేశంలో ప్రస్తుతం నాలుగేళ్లకు సరిపడా బాయిల్డ్ రైస్ నిల్వలు ఉన్నందున తెలంగాణ నుంచి రా రైస్ మాత్రమే సేకరిస్తామని ముందే చెప్పామని.. రాష్ట్ర ప్రభుత్వం దీనికి అంగీక రించి ఒప్పందంపై సంతకం కూడా చేసిందని వివరించారు. ఈ క్రమంలో ఇప్పుడు బాయిల్డ్ రైస్ సేకరించే అవకావం లేదని కేంద్రం స్పష్టం చేసింది.

పృధ్విరాజ్ గోసుకొండ
**ఎడిటర్**

## అధికార పార్టీల డ్రామాలతో కుదేలవుతున్న రైతాంగం

సిపిఐ పార్టీ నాయకుల డిమాండ్




**ములుగు, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చెలాయిస్తూ ప్రజలకు న్యాయం చేయవలసిన పాలకులు రైతాంగాన్ని ఊబిలో నెట్టడానికి ధాన్యం కొనుగోలు చేయకుండా ధర్నాల పేరుతో డ్రామాలాడుతున్నారు అన్నారు. మిల్లర్ లతో తమ ప్రభుత్వం కుమ్ముక్కై ధాన్యం తక్కువ ధరకే మిల్లర్లు కొనేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఇప్పటికే ధాన్యం అతి తక్కువ ధరకు చాలా మంది రైతులు అమ్ముకోవడం జరిగింది. ఈ నష్టాన్ని ప్రభుత్వం భరించవలసినదిగా సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ ఇప్పటికీ రైతు రుణాలు కూడా మాఫీ జరగలేదన్నారు. వెంటనే రుణమాఫీ కూడా చేసి నిజాయితీ నిరూపించుకోవాలని తెలిపారు. ఈనెల 18వ తేదీన వెంకటాపూర్ మండల పార్టీ మహాసభ 20వ తేదీన ములుగు మండల పార్టీ మహాసభ జరుగుతుంది. ఈ సమావేశాలను పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నరసయ్య ములుగు మండలం సహాయ కార్యదర్శి జక్కుల ఐలయ్య ఏఐటీయూసీ నాయకులు తూము నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాల పరామర్శించిన బిజెపి పార్టీ గిరిజన అధికార ప్రతినిధి తాటి కృష్ణ



**ములుగు, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని రొయ్యూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో ఉగాది పండుగ రోజున గోదావరి నది నీటిలో మునిగి ముగ్గురు యువకులు బెడిక సతీశ్ ఆకుదారి సాయివర్ధన్ డోంగిరి సందీప్ లు చనిపోగా వారి కుటుంబాలను పరామర్శించి చనిపోయిన ప్రగాఢ సంతాపం తెలిపి మనోధైర్యం కల్పించి ఒక్కొక్క కుటుంబాలనికి 2500 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేసిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ అనంతరం వారు మాట్లాడుతూ గోదావరి నది నీటిలో మునిగి చనిపోయిన యువకుల కుటుంబాలు నిరుపేదలు కావడంతో తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు ఇట్టి కుటుంబాలకు ప్రభుత్వం కుటుంబానికి 25లక్షల చొప్పున ఎక్స్ గ్రేసియా ప్రకటించాలి అలాగే వీరికి దళిత బంధు మరియు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు మంజూరు చేసి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు చేల్పాక గ్రామంలో చింత సమ్మయ్య భార్య చింత చిలకమ్మ మిర్చి కూలీకి వెళ్లి పాము కాటుకు గురై మరణించడం జరిగింది ఇట్టి కుటుంబాన్ని పరామర్శించి 2500 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది వీరికి ఇద్దరు చిన్న పిల్లలు. చిలకమ్మ గారు మరణించడంతో రోడ్డున పడ్డారు వీరి కుటుంబానికి ప్రభుత్వం అన్నిరకాల ఆదుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కావిరి అర్జున్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ యాకుబ్ పాషా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా గిరిజన మోర్చా కార్యదర్శి చేరుకుల గోపి మండల ప్రధాన కార్యదర్శి లు గద్దల హరిబాబు సోదారి సమ్మయ్య మండల ఉపాధ్యక్షుడు కొండగొర్ల మదన్ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు కొప్పుల నవీన్ యువ మోర్చా మండల అధ్యక్షుడు వినుకోళ్ల చక్రవర్తి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిటమట శ్రీను యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గద్దల ప్రణయ్ ఏటూరునాగారం శక్తికేంద్రం ఇంచార్జి వావిలాల జనర్దన్ రొయ్యూర్ బూత్ అధ్యక్షుడు సోదారి బాణయ్య చింత స్వామి తాటి సుధాకర్ చేల్పాక బూత్ అధ్యక్షుడు పడిదల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నర్సరీలను సెగ్రిగేషన్ షెడ్ యందు వర్మి కంపోస్టులను పరిశీలించిన కలెక్టర్ నిఖిల



**వికారాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** మంగళవారం వికారాబాద్ జిల్లా, పరిగి మండల పరిధిలోని రూప్ ఖాన్ పేట, బసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నర్సరీలను మరియు సెగ్రిగేషన్ షెడ్ యందు వర్మి కంపోస్టు తయారు చేయుటను జిల్లా కలెక్టర్ నిఖిల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో 2022 జూన్ నెలలో హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటుటకు ప్రణాళిక ప్రకారంగా పెద్ద మొక్కలు నాటుటకు సిద్ధం చేయవలెనని పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్‌కు తెలిపారు. నర్సరీలలో టార్గెట్ ప్రకారంగా మొక్కలన్నీ బతికి ఉండాలని ఖాళీ బ్యాగ్ లు ఉండకూడదని ఆదేశించారు. అన్ని నర్సరీలలో ఈ సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ కొరకు కనీసం 5000 పెద్ద మొక్కలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రైమరి బెడ్‌లలో నారు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీ సెగ్రిషన్ షెడ్ యందు వర్మి కంపోస్టు ఖచ్చితంగా తయారు చేయవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో శేషగిరి శర్మ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణా, దయానంద్ మండల పంచాయతీ అధికారి, ఉష ఏంపీఓ, ఈసి ప్రభాకర్, మొగులయ్య మరియు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు

## రష్యా ఉక్రెయిన్ యుద్ధంతో ఆందోళనకర పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి..) అధ్యక్షుడు జో బైడెన్ మధ్య జరిగిన వర్చువల్ సమావేశంలో ఇవే అంశాలు ప్రధానంగా ప్రస్తుతించాయి. దీనిలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, కరోనా మహమ్మారి సహా పలు అంశాలపై ఇద్దరూ చర్చించారు. అలాగే మే 24న జరిగే క్వాడ్ సమ్మిట్‌లో ప్రధాని మోడీని కలవాలనే ఆకాంక్షను బైడన్ వెల్లడించారు. ప్రజాస్వామ్యం ఇబ్బందులను చర్చల ద్వారా మార్గం సుగమం చేస్తుందని ఈ సందర్భంగా మోడీ చెప్పారు. ఉక్రెయిన్‌లో మానవతా సంక్షోభం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నాను. మేం ఉక్రెయిన్‌కు సహాయం చేయడానికి సాధ్యమైన ప్రతిదాన్ని చేస్తున్నాం అని ఈ సందర్భంగా బైడెన్ అన్నారు. ఉక్రెయిన్‌లో పరిస్థితి మరింత దిగజారుతున్న సమయంలోనూ చర్చలు జరుపుతున్నామని మోడీ తెలిపారు. 20 వేలమందిని భారత్‌కు తెచ్చామనీ, వీరిలో చాలా మంది యువ విద్యార్థులేనని వివరించారు. ఉక్రెయిన్, రష్యా అధ్యక్షులతో చాలాసార్లు మాట్లాడాను. ఉక్రెయిన్ అధ్యక్షుడితో నేరుగా మాట్లాడాలని పుతిన్‌ని కోరాను. భారత్ పార్లమెంటులో ఉక్రెయిన్ సమస్య చాలా చర్చనీయాంశమైందని ఈ సందర్భంగా మోడీ వివరించారు. భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోడీతో సమావేశం కోసం ఎదురుచూస్తున్నట్టు సమావేశానికి ముందు అధ్యక్షుడు బైడెన్ ట్వీట్ చేశారు. రక్షణతో సహా అనేక రంగాల్లో అమెరికా, భారత్‌ల మధ్య భాగస్వామ్యం బలమైందని వివరించారు. ఉక్రెయిన్‌కు భారత్ చేసిన సహాయాన్ని తాను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. పరస్పర సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇలాంటి చర్చలు కొనసాగుతాయని తెలిపారు. ఇకపోతే రష్యా నుంచి చమురు దిగుమతుల విషయంలో భారత్‌కు అమెరికా సున్నిత హెచ్చరిక చేసింది. రష్యా చమురు దిగుమతులను భారత్ మరింత పెంచుతుందని తాము భావించడం లేదని పేర్కొంది. ఇప్పటివరకు రష్యా నుంచి భారత్ చేసుకున్న చమురు దిగుమతులు ఆంక్షలను ఉల్లంఘించేంత స్థాయిలో లేవని, ఒకవేళ వాటిని మరింత పెంచాలని భావిస్తే మాత్రం శ్రేయస్కరం కాదని హితవు పలికింది. ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మధ్య దాదాపు గంటపాటు జరిగిన వర్చువల్ సమావేశంలో ఈ అంశంపైనే ప్రధాన చర్చ నడిచింది. రష్యా విషయంలో తమలాగే.. అన్ని ప్రపంచదేశాలు ఆంక్షలను అమలు చేయలేవని తమకు తెలుసని అమెరికా తేల్చి చెప్పింది. రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోవాలా ? వద్దా ? అనే విషయంలో ఇప్పటివరకు భారత్‌కు తాము ఎలాంటి సూచనలూ చేయలేదని తెలిపింది. అయితే రష్యా, చైనాల సత్సంబంధాలు భారత్‌ను కలవరపరిచేలా ఉన్నాయని, ఇప్పటికే వాస్తవాధీన రేఖ వద్ద కఠిన సవాళ్లను ఎదుర్కొంటున్న భారత్ పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని అమెరికా అధికారవర్గాలు చెప్పాయి. ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థను రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై ఆంక్షలు విధించే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అమెరికా వెల్లడించింది. మరోవైపు ఈ సదస్సు వేదికగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఉక్రెయిన్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఉక్రెయిన్‌కు నిరంతరాయంగా మానవతా సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కాగా, ఈ సమావేశంలో అమెరికా, భారత్‌ల రక్షణ, విదేశాంగ శాఖల మంత్రులు కూడా పాల్గొన్నారు.

## రైతులకు సీఎం కేసీఆర్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి..) నాయకులతో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహించి, అందరి అభిప్రాయాలు తీసుకుని సమగ్ర వ్యవసాయ విధానం రూపొందిస్తామని అన్నారు. దీనిని అమలు చేస్తే స్వాగతిస్తామని లేకుంటే బిజెపి ఖర్మానికి వదిలేస్తామని అన్నారు. ఇకపోతే తెలంగాణలో మరో ఆరు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కావేరి అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఆమోదం లభించిందన్నారు. దీంతోపాటు అమిటీ, సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) , గురునానక్, నిప్‌మర్, ఎంఎన్ఆర్ యూనిర్సిటీల ఏర్పాటుకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవోలు, విధివిధానాలను సంబంధిత మంత్రులే చూసుకుంటారని చెప్పారు. అలాగే, ఫార్మా యూనివర్సిటీని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఇకపోతే రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల్లో అడ్డంకిగా ఉన్న 111 జీవోను ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఎం కేసీఆర్ ప్రకటన చేశారు. ఆరు కొత్త ప్రైవేటు యూనివర్సిటీలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల హామీల మేరకు 111 జీవోను ఎత్తివేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దేశంలోనే నాలుగో అతిపెద్ద ఎయిర్‌పోర్ట్‌గా నిలిచిందని చెప్పారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు తర్వాతి స్థానంలో మన హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నిలిచిందన్నారు. భూభాగం దృష్ట్యా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని సీఎం కేసీఆర్ చెప్పారు. ఢిల్లీకంటే మన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పెద్దదని వెల్లడించారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ 5000 ఎకరాల్లో ఉంటే, మన హైదరాబాద్ ఎయిర్‌పోర్టు 5,200 ఎకరాల్లో విస్తరించి ఉందని వివరించారు. శంషాబాద్‌లో రెండో రన్‌వే ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని జీఎంఆర్‌కు చెప్పామన్నారు. టెర్మినల్‌కు ఉత్తరాన ఇంకో రన్‌వే వస్తుందని తెలిపారు. అతిత్వరలోనే రెండో రన్‌వే పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. దేశంలోనే నాలుగో అతిపెద్ద ఎయిర్‌పోర్ట్‌గా నిలిచినందుకు సివిల్ ఏవియేషన్‌లో మరింత ముందుకు పోవాలని నిర్ణయించామని సీఎం కేసీఆర్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో పలువురు మంత్రులు పాల్గొన్నారు.

### కేబినేట్ భేటీ అనంతరం మిడియాతో మాట్లాడుతూ..

(మొదటి పేజీ తరువాయి..) అవమానించేలా మాట్లాడారని సీఎం కేసీఆర్ ఆక్షేపించారు. తెలంగాణ ప్రజలకు నూకలు తినడం అలవాటు చేయడండంటూ బుద్రతక్కువ మాటలు మాట్లాడాలంటూ, 'క్యా చమత్కార్' అంటూ పిచ్చి ప్రేలాపనలు చేశాడని, అసలు ఆయనకు బుద్ధి, జ్ఞానం ఉందా? అంటూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌పై సీఎం కేసీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రైతుల పట్ల కేంద్రం వైఖరి సరిగా లేదన్న సీఎం కేసీఆర్.. బియ్యం మెలికకు ప్రతీసారి మెలిక పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసమర్థతను ఇతరుల మీద నెట్టేసే ప్రయత్నం చేస్తున్నా రంటూ విమర్శించారు. వడ్లు కొనడం చేతకాదు అని కేంద్రం చెప్పొచ్చు కదా అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బలమైన కేంద్రం, బలహీన మైన రాష్ట్రం అనేది బీజేపీ, ఆరెస్సెస్ దిక్కుమాలిన సిద్ధాంతమని, అది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని సీఎం కేసీఆర్ అన్నారు. బ్యాంకు రుణాలు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన కార్పోరేట్ గద్దల్ని వదిలేస్తారని, అదే రైతుల సంక్షేమం కోసం అయితే నానారాద్ధాంతం చేస్తున్నారని, ఇదొక దద్దమ్మ ప్రభుత్వమని కేంద్రంపై మండిపడ్డారు. లండన్‌లో సేదదీరుతున్న వారిని అరెస్ట్ చేయడానికి వెళ్లిన సిబిఐ అధికారులను వెనక్కి పిలిపించారని, దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. వీటిని దేశముందు పెట్టి వారిని దోషులగా నిలబెడతామన్నారు. కార్పోరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సందను దోచుకుంటున్న వారికి ఈ ప్రభుత్వం అండగా ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్రం కుట్ర చేస్తోందని, ఆహార భద్రత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కేంద్రం వైఖరి అర్థమయ్యే.. వేరే పంటలు వేసుకోవాలని రైతులకు చెప్పామని సీఎం కేసీఆర్ అన్నారు. అలాగే దేశంలో రైతాంగానికి ఒక ఏకీకృత వ్యవస్థ విధానం అవసరం ఉందని, ఈ కేంద్ర ప్రభుత్వం గనుక దానిని స్వీకరించకపోతే రైతులే తమకు అనుకూల ప్రభుత్వం తెచ్చుకుంటారని, దేశాన్ని చైతన్య పరిచే పోరాటంలో తన వంతు కృషి తప్పక ఉంటుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పై తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. కేంద్రమంత్రి పీయూశ్ కు మెదడు, జ్ఞానం, బుద్ధి వుందా? అంటూ సూటిగా ప్రశ్నించారు. ధాన్యం కొనడం చేతగాక.. నూకలు తినమని అవమానిస్తున్నారని మండిపడ్డారు. అన్నం అందించే వారికి నూకలు తినమని చెప్పడం ఆయన అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. నూకలు తినమని చెప్పి, తెలంగాణ ప్రజలను అవమానించారని కేసీఆర్ పునరుద్ఘాటించారు. కేంద్రానికి పరిపాలన చేతకావడం లేదని, తమ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను కేంద్రం జీర్ణించుకోలేకపోతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు నాలుగు సంవత్సరాలుగా కేంద్రం అనేక వేల టన్నుల బాయిల్డ్ రైస్ ఎగుమతి చేశారని, అయినా అబద్దాలు చెబుతున్నారని, వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించే దిశగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకువచ్చిందని సీఎం కేసీఆర్ అన్నారు.'సమైక్య రాష్ట్రంలో అత్యంత బాధాకరంగా నలిగిపోయి, చితికిపోయిన రంగం వ్యవసాయరంగం. పూర్తిస్థాయిలో మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ ధ్వంసం చేయబడి, ప్రాజెక్టులు అనేక సంవత్సరాలు పెండింగ్ పెట్టారు. తెలంగాణ రైతాంగానికి అప్పుడు భూగర్భ జలాలే దిక్కైనయ్. కరువు, కాటకాటలు అనేక ఇతర్ర కారణాలతో తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం మొత్తం చెల్లాచెదురైపోయి రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు భయంకరంగా జరిగాయి. అనేక దశాబ్దాల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో.. తెలంగాణ గ్రామీణ ఆర్థిక పరిపుష్టి కోసం చాలా పకడ్బందీ ప్రణాళికతో టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంది. అందులో భాగంగా వ్యవసాయరంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించే దిశగా అనేక ఉద్దీపనలు సమకూర్చడం జరిగింది. అందులో ఒక భాగం నీళ్ల సమస్య, ప్రాజెక్టులు కాకపోవడం, కాలువల ద్వారా నీళ్లు రాకపోవడం. ఇలా చాలా బాధకరమైన విషయాలు చూశాం. దానికి పునర్జీవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం మిషన్ కాకతీయ తీసుకువచ్చింది. కార్యక్రమం అద్భుతమైన ఫలితాలు ఇచ్చింది. ఈ విషయాన్ని కేంద్ర జనవరుల శాఖ నివేదికలో వెల్లడించింది. దేశంలో అత్యధికంగా భూగర్భ జలాలు పెంచిన రాష్ట్రం ఏదంటే తెలంగాణ అని చెప్పింది. దానికి తోడుగా ఎలక్ట్రిసిటీని చాలా అద్భుతంగా చేసి, నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలు అన్ని రంగాలకు అందించాం. 2023లో అందుబాటులోకి యాదాద్రి, ఎన్టీపీసీ విద్యుత్ ఈబోయే రోజుల్లో యాదాద్రిలో 4వేల మెగావాట్లు, ఎన్టీపీసీ 1600 మెగావాట్లు, మరో 500మెగావాట్ల థర్మల్ విద్యుత్ 2023లో అందుబాటులోకి రాబోతున్నది. విద్యుత్ పంపిణీ విధానంలో ఉన్న అసమతుల విధానాన్ని సమతులం చేసి, కోతలు, లోవోల్టేజీ లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడంతో గణనీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి. ప్రపంచమే అబ్బురపడేలా మిషన్ కాకతీయ పూర్తి చేశాం. యూఎన్‌వో సైతం ప్రశంసించింది. రీ ఇంజినీరింగ్ చేసి భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. ప్రపంచంలోనే పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కాళేశ్వరం రికార్డు సమయంలో కంప్లీట్ చేయడంతో దానికి ఫలితాలు అందుతున్నాయి. దీనికి తోడు మూడు నాలుగు సంవత్సరాలు భగవంతుడి దయతో ప్రకృతి కరుణించడంతో వర్షాపాతం తోడైంది. దానికి తోడుగా కరెంటు అద్భుతంగా అన్ని సీజన్లలో ఏమాత్రం సమస్యలు లేకుండా సరఫరా కావడం ఇన్‌పుట్ అయ్యింది. వీటికి తోడు ప్రభుత్వం ఇచ్చిన ఉద్దీపనలు ఇండియాలో కాదు ప్రపంచంలో ఇవ్వరు. ప్రపంచంలో, భారత్‌లోనే కాదు భూగోళంలో ఎక్కడా లేని విధంగా ఎక్కడా సంవత్సరానికి పది వేలు ఇస్తున్నాం. మధ్యలో దళారులు లేకుండా నేరుగా రైతులకు ఇస్తున్నాం. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నీటిని సరఫరా చేయడం, గతంలో ఉన్న రూ.500కోట్ల నీటి తీరువా బకాయిలు రద్దు చేయడంతో పాటు కొత్తగా ఎక్కడా రూపాయి తీసుకోకుండా నీటిని సరఫరా చేస్తున్నాం. ఇలా పొరుగు రాష్ట్రలతో ప్రధాని మోదీ రాష్ట్రం గుజరాత్‌లో ఇవ్వడం లేదు. సర్ఫేస్ వాటర్‌ను విత్‌ఔట్ సెస్ సరఫరా చేస్తున్నాం. రైతులు చనిపోతే కారణంతో నిమిత్తం లేకుండా రైతుబీమా కల్పించాం. వీటితో రైతులు అద్భుతంగా పంటలు పండించారు. కరోనా సందర్భంలో చెలరేగిన మరణాలు, భయోత్పాతంతో ఒకే చోటకు రైతులంతా వచ్చి మార్కెట్లలో ఉంటే వైరస్ ప్రబలుతుందని.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 7వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు చేశామని వివరించారు.

## ఆర్టీసీ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉంది

డీజిల్ ధరల పెరుగుదలతో తప్పేలా లేదు

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్న సజ్జన్నార్




**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** డీజిల్ ధరల పెరుగుదల దృష్ట్యా బస్సు చార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెప్పారు. చార్జీల పెంపు విషయంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ బస్సు చార్జీల పెంపుపై ప్రజల్లో అసంతృప్తి లేదని, చాలా మంది తనతో మాట్లాడారని అన్నారు. నాలుగు నెలలుగా డీజిల్ ధర బాగా పెరిగిందని, ఈ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసునని అన్నారు. ఇప్పటి వరకు సర్దుబాబు చేసుకుంటూ నెట్టుకొచ్చామని, మార్చి నెల నుంచి చాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. ఆర్టీసీ సంస్థ నష్టంలో ఉందని, కోవిడ్ నుంచి కోలుకుంటున్న తరుణంలో థర్డ్ వేవ్ వచ్చిందని, ఇప్పుడు డీజిల్ ధర పెరిగిన నేపథ్యంలో ఆర్టీసీ సంస్థ ఇంకా నష్టంలో కూరుకుపోయే అవకాశం ఉందని, అందుకే డీజిల్ సెస్ పెట్టడం జరిగిందని ఆయన వివరించారు. తమ ప్రతిపాదనను ప్రభుత్వం అర్థం చేసుకుని సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నట్లు సజ్జనార్ చెప్పారు.

(మొదటి పేజీ తరువాయి..) సదుపాయాల కల్పనలో ఫలప్రదమైన పురోగతి సాధిస్తోందని మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. హైదరాబాద్ మహానగర పాలక మండలి 2022-23కు గానూ రూ.6150 కోట్ల వార్షిక బ్జడెట్‌ను మేయర్ ప్రవేశపెట్టారు. జీహెచ్ఎంసీని సరికొత్త హంగులతో విశ్వనగరంగా మార్చుకునే దిశలో 20222-23వార్షిక బడ్జెట్‌ను రూపొందించినట్లు మేయర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన బడ్జెట్, సాధారణ సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మీ జీహెచ్ఎంసీ వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు.జీహెచ్ఎంసీలో రెవెన్యూ ఆదాయం రూ.3434 కోట్లు కాగా.. వ్యయం రూ.2800 కోట్లు.. రెవెన్యూ మిగులు రూ.634 కోట్లుగా చూపించారు. అదే విధంగా మూలధన ఆదాయం రూ. 3350 కోట్లు.. మూలధన వ్యయం కూడా రూ. 3350 కోట్లుగా పేర్కొన్నారు. ఉదయం భేటీ ప్రారంభం కాగానే బడ్జెట్ పై చర్చ సందర్భంగా ఎంఐఎం, టీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వివాదం నెలకొంది. ప్రతి భోజనంపై రెండు రూపాయల అదనపు భారాన్ని సైతం భరించి నగరంలో అభాగ్యుల ఆకలి తీర్చడం కోసం జీహెచ్ఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసిందని మేయర్ అన్నారు.

## ధాన్యంపై రైతులను దగా చేస్తున్న కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి..) వ్యాఖ్యానించారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని, కేంద్రానికి అగ్రిమెంట్ ఇచ్చి, ఇప్పుడు రాష్ట్రం సేకరించను అంటుందని ఆయన మండిపడ్డారు. రైతులను ఆగం చెయ్యటం కోసమే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని, తెలంగాణ ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులను ఆదుకునే ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రా రైస్ చివరి గింజ వరకు కేంద్రం కొంటుందని, టార్గెట్ కంటే ఎక్కువ కొన్నామని, తెలంగాణకు ఒక విధానం, దేశానికి ఒక విధానం లేదని ఆయన స్పష్టం చేశారు. బాయిల్డ్ రైస్ తినే రాష్ట్రాల్లో వినియోగం తగ్గింది. మిగతా ఎక్కడా తినడం లేదు. ఉచితంగా ఇచ్చినా సరే, తినే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలోనే కాదు, బాయిల్డ్ రైస్ ఉత్పత్తి చేసే అన్ని రాష్ట్రాలను కూడా ఇకపై వద్దని కేంద్రం కోరుతూ వచ్చిందని తెలిపారు. గత సీజన్లో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వాల్సిన బియ్యమే ఇంకా ఇవ్వలేదని.. గత సీజన్లో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం చివరి గింజ వరకు కొంటామని చెప్పామని అన్నారు.. ఆ అగ్రిమెంట్‌లో మిగులు బాయిల్డ్ రైస్ ఉంటే, అది కూడా కొంటామన్నారు. 8.34 లక్షల మెట్రిక్ టన్నుల (ఇందులో 1.34 లక్షల బాయిల్డ్ రైస్ కలుపుకుని) ఇవ్వాల్సిన బియ్యమే ఇప్పటివరకు అందించలేదని తెలిపారు. కేసీఆర్ ను కాదని, మేము చెబితేనే రైతులు వరి సాగు చేసినట్టు ప్రచారం చేస్తున్నారని.. మోటర్లకు మీటర్ల విషయంలో ఎలాగైతే తప్పుడు ప్రచారం చేశారో ఇప్పుడు కూడా అలాగే తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా రబీలో వచ్చిన దిగుబడిని డైరెక్ట్ గా మిల్లు పట్టించి ఇవ్వాలన్నారు. నియమాల ప్రకారం కేంద్రం కూడా కొంతశాతం నూకలు తీసుకుంటుందని.. చెప్పారు. ప్రతి క్వింటా మీద రూ. 3,187/- కేంద్రం ఖర్చు చేస్తుందన్నారు. బస్తా సంచులకు, సుతిలి దారానికి, హమాలికి.. ఇలా అన్ని ఖర్చులు కేంద్రం భరిస్తుందని తెలిపారు. రైతులకు ఎరువులు ఉచితంగా ఇస్తానని కేసీఆర్ అన్నారని.. ఇది ప్రపంచంలోనే సంచలనం అన్నారు. చరిత్ర సృష్టిస్తాము అన్నారు. కానీ ఇంతవరకు అమలే కాలేదని గుర్తు చేశారు. 24 లేదా 26 లక్షల టన్నుల ఎరువులు తెలంగాణలో రైతులకు 100శాతం ఉచితంగా సరఫరా చేస్తాం అని కేసీఆర్ అన్నారని కేసీఆర్ గతంలో మాట్లాడిన వీడియోలు ప్లే చేసి చూపించారు. ఇకపోతే కేసీఆర్ కుటుంబం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైతుల కోసం కాదు..రాజకీయం కోసమే కేసీఆర్ ధర్నాలు... ముద్దుల కొడుకు కేటీఆర్ కోసమే కేసీఆర్ దీక్షలు. కేసీఆర్ కుటుంబానికి ఒక విధానం, దేశానికి ఒక విధానం ఉండదని అన్నారు. .తెలంగాణ రైతుల కోసం కేంద్రం రూ.3400 కోట్లు ఖర్చు చేసింది.ఎరువులపై ఒక్క రూపాయి కూడా పెరగదు. కేంద్రంపై సీఎం కేసీఆర్ విషప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

### పార్టీ కోసం పనిచేసే వారికే టిక్కెట్లు

(మొదటి పేజీ తరువాయి..) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు.. నాయకులను తిప్పుకుంటున్నారు. తిప్పుకున్న వారికీ.. తిరిగిన వారికీ ఇద్దరకీ టికెట్లు రావు. బీజేపీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోజీ కూడా ఇదే విషయం స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి అవుతామని చెప్పుకునే వారు.. బీజేపీలో ముఖ్యమంత్రులు కాలేరు. అధ్యక్షుడైనప్పటికీ.. నా టికెట్ పై కూడా స్పష్టత లేదు. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా 338 బి, 342 ఏ, 366 (26 ఏ) అధికరణను చేరుస్తూ జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు.

### ఎంపి ఆర్వింద్ ఇంటి ముందు ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..) ఇంటి ముందు వడ్లు పారబోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన రైతులు.. ఎంపీ అరవింద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. మోడీ డౌన్ డౌన్, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

### వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలి

(మొదటి పేజీ తరువాయి..)తెరిచి కొనుగోలును ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకుని రైతులకు భరోస కల్పించకపోతే ఎక్కడికక్కడ మంత్రులను, టీఆర్ఎస్ నేతలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. రైతులకు లాభం జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బీజేపీ, టీఆర్ఎస్‌లు ఆడుతున్న దొంగ నాటకాలు కట్టిపెట్టాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి చివరి వరి గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాటం చేసి వారికి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన సెగలు

## తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు, రస్తారోకోలు

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు సిగ్గుచేటు

**పినపాక నియోజకవర్గం స్థాయి నాయకులు తాసిల్దార్ విక్రమ్ కుమార్‌కు వినతి పత్రం అందజేత**



**పినపాక, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులతో దోబూచులాడుతూ కపట ప్రేమ చూపిస్తూ వరి పై ప్రజలతో చెలగాటమాడుతూ రైతుల నడ్డి విరుస్తున్నారని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ సంతోష్ కుమార్ అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కెసిఆర్ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న కొద్దీ సామాన్యులు సైతం ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల కోసం ఎంతో చేస్తామన్న ప్రభుత్వం సామాన్యులను అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధక్షుడు గొడిశాల రామనాథం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు రాస్తారోకో నిర్వహణ అనంతరం పినపాక మండలం తాసిల్దార్ విక్రమ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు అవలంభిస్తున్న విధానాలు ప్రజలకు చెల్లుబాటు కావట్లేదని రైతే రాజని ప్రభుత్వాలు రైతు నోట్లో మట్టి కొట్టి పొస్తున్నారని ప్రపంచానికి తెలుసని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటాయని తెలిపారు. ధరలు పెంచిన ప్రభుత్వాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల పట్టణ అధ్యక్షుడు పిరినాకి నవీన్, రషీద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మదర్ సాహెబ్, జక్కుల వెంకటేశ్వర్లు, చందా ప్రసాద్, అచ్చా నవీన్, పొనుగోటి చంద్రరావు, పి.రుక్మరావు, పూనేం వెంకటేశ్వర్లు, యాకూబ్ పాషా, తోకల సాంబశివరావు, పాయం సమ్మక్క, జరుపుల రాము, బండ గొర్ల సాంబ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .



సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

## ధరలు తగ్గే వరకు పోరాటం ఆగదు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**సిద్దిపేట,12 ఏప్రిల్ (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గే వరకు, రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనె వరకు తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం సిద్దిపేట లో టి పి సి సి ఆదేశాల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై స్థానిక పాత బస్టాండ్ దగ్గర రాస్తారోకో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు . ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొమ్మల యాదగిరి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంలో దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ద్వారా లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుంచి దోచుకుందని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించి జీఎస్టీలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై కేసీఆర్ ప్రభుత్వం భారం మోపుతోందని తెలిపారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని సీఎం కేసీఆర్ కనీసం కేంద్రానికి లేఖ రాయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడుదొంగలా మరి దేశాన్ని రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. ఇప్పటికైనా పెంచిన ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. లేకుంటే రైతుల ఆగ్రహానికి ఏ ప్రభుత్వాలు దిగి రావాల్సిందే నని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు గంప మహేందర్ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు ఇమామ్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సూర్యవర్మ మహిళ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి మండల అధ్యక్షులు తప్పెట శంకర్ రాములు బర్మా రామచంద్రన్. బిక్షపతి డి సి సి జనరల్ సెక్రెటరీ షాబుద్దీన్ అనిల్ అనిల్ రెడ్డి సామల సంతోష్, స్వప్న, జాయాసుధీన్, ఫయాజ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసరాల ధరలు, చార్జీలు విద్యుత్ చార్జీలు తగ్గించాలని రస్తారోకో



**జగిత్యాల, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ధర్మపురి నియోజకవర్గం, రాయపట్నం వద్ద నేషనల్ హైవే రోడ్డుపైన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్కుమార్ ఆధ్వర్యంలో రస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డిజిల్ నిత్యావసరాల ధరలు, చార్జీలు విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఐకేపీ సెంటర్లులో వెంటనే వడ్లు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తెలంగాణ రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్లు కొనుగోలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ధర్నాల డ్రామాలు ఆపి పెంచిన ధరలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు రైతులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్.. బిజెపి పార్టీల తీరు దొంగే.. దొంగ అన్నట్లుంది

- గల్లీ ధర్నా తో బిజెపి.. ఢిల్లీ ధర్నా తో టిఆర్ఎస్ రైతులను బలిపీఠం మెక్కిస్తున్నారు..
- కేసీఆర్ ను పట్టించుకోవద్దని చెప్పిన బండి సంజయ్ మోదీతో మాట్లాడి వడ్లు కొనిపించే దమ్ముందా..?
- ఓట్లు కొనే ఈ రెండు పార్టీలకు వడ్లు కొనే సత్తా లేకపోవడం సిగ్గుచేటు
- గతంలో కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా రైతులు.. ప్రజలు ఇబ్బంది పడ్డారా..ప్రజలారా..ఆలోచించండి
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.. మెంబర్షిప్ ఇంఛార్జి సుప్రభాత రావు..నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి..
- కాంగ్రెస్ ధర్నా విజయవంతం




**కరీంనగర్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** యాసంగి పంట వడ్ల కొనుగోలు విషయంలో రైతులను తప్పుదారి పట్టించడానికి,రోజుకో దొంగ డ్రామాలు ఆడుతూ టిఆర్ఎస్, బిజెపి పార్టీల తీరు దొంగే.. దొంగ అన్నట్లుగా ఉందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, వంట గ్యాస్, డీజిల్, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు తగ్గించాలని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ధర్నా లో పొన్నం ప్రభాకర్ తో పాటు మెంబర్షిప్ ఇంఛార్జి మెదక్ సుప్రభాత రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పొన్నం మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యాసంగిలో 7.52 లక్షల ఎకరాల్లో వరి పంట రైతులు పండించారని, ఈ పంట ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, టిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రం వరి పండించిన రైతులను నోట్లో మట్టికొట్టి, ఒకరోజు ధాన్యాన్ని తూర్పార పట్టడం, ఇండ్లపై నల్ల జెండాలు ఎగుర వేయడం, మండల, జెడ్పి సర్వసభ్య సమావేశాల్లో తీర్మానాలను ప్రవేశపెడుతూ, జాతీయ రహదారుల పై టెంట్లు వేసి రాస్తారోకోలు చేసి రోడ్లు దిగ్బంధం చేయడం, చివరికి ఢిల్లీలో ధర్నాలు చేయడం లాంటి రోజుకో డ్రామా ఆడుతూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. యాసంగి పంట కోతకు సిద్ధంగా ఉన్న నేటివరకు ఐకెపి సెంటర్లు తెరువకపోవడం, పిఏసీఎస్, డీసీఎంఎస్ ల ద్వారా ఎక్కడెక్కడ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే దానిపై స్పష్టత లేకపోవడం, గన్నీ సంచులు, ప్యాడీ క్లినర్లు, తూకం యంత్రాలు, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన వంటి చర్యలు చేపట్టకపోవడం జిల్లా మంత్రి గా గంగుల ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ను తెలంగాణ రైతులు, మంత్రులు పట్టించుకోవద్దని చెప్పిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయిస్తానని చెప్పి ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం కాదని, ప్రధాని మోదీతో మాట్లాడి బాయిల్డ్ రైస్ కొనిపించే దమ్ముందా అని సవాల్ చేశారు. మెంబర్షిప్ ఇంఛార్జి సుప్రభాత రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో దళారుల మాయతో రైతులను నష్టానికి గురిచేస్తు ఆర్థికంగా దెబ్బతిస్తున్నారని, అందుకే ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వ సూచనతో వరికి బదులు యసంగిలో ఇతర పంటలు వేసిన రైతులను కూడా మోసగించడం తగదన్నారు. రైస్ మిల్లుల్లో పేరుకుపోయిన రెండు సీజన్ల ధాన్యం పై నేటివరకు ప్రభుత్వం, సంబంధిత మంత్రి ప్రతి ధాన్యం గింజ కొంటామని, దానికి పూర్తి బాధ్యత మేమే వహిస్తానని మీడియా ముందు ప్రగల్భాలు పలికి ఇప్పుడు ధర్నా లు చేయడం సరికాదన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో ఓట్లను అవలీలగా కొనే వీరికి రైతుల వడ్లు కొనే సత్తా లేకపోవడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి మాట్లాడుతూ యాసంగి వడ్ల కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వీడి, రాజకీయాలు మానుకోవాలని టిఆర్ఎస్, బిజెపి లకు హితువు పలికారు. లేకుంటే టిఆర్ఎస్, బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతుల పంట చేతికి వచ్చే సమయంలో వడ్ల రాజకీయం చేపట్టారని, ఫలితంగా తగ్గించి దళారులను మిల్లర్ లను ప్రోత్సహించేలా చేస్తున్నారని అని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వడ్ల రాజకీయంతో రైతులను బలి చేస్తున్నాయని అని విమర్శించారు. ప్రస్తుతం వడ్ల ధర రూ. 1230, 1300 పలుకుతోందని, రూ.1900 రూపాయలకు తగ్గితే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ విధంగా కొన్నారో ఇకముందు కూడా అలాగే కొనాల న్నారు. వరి వేస్తే ఉరి అంటూ కెసిఆర్, వరి వేయండి కేంద్రం కొనుగోలు చేస్తుందని బండి సంజయ్ చెప్పుతూ రైతులను ఆగం చేస్తున్నారన్నారని దుయ్యబట్టారు. రైతులు తిరగబడే రోజు వచ్చాయని, కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేత కాకుంటే ఎఫ్సిఐ ద్వారా కొనాలని, నష్టం వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలే తప్ప రైతులను నట్టేట ముంచటం సరికాదన్నారు. వడ్ల గురించి పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు అవగాహన లేదన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అందులో సకల సౌకర్యాలు కల్పించకుంటే టిఆర్ఎస్, బిజెపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఇండ్లపై దాడులకు వెనుకాడ బోమని, అడుగడుగునా ఈ రెండు పార్టీల ప్రజాప్రతినిధులను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు.. సమద్ నవాబ్, రహ్మత్ హుస్సేన్, చెర్ల పద్మ, యండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మడుపు మోహన్, తిరుపతి రెడ్డి, బోనాల శ్రీనివాస్, లింగంపెల్లి బాబు, కుర్ర పోచయ్య, ఖమరుద్దీన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి, దండి రవీందర్, యనమల మంజుల, కొరివి అరున్, నిహాల్, దన్న సింగ్, ఏద్రా, పొరండ్ల రమేష్, జీడి రమేష్, శబానా మహమ్మద్, అజ్మత్, జీలకర్ర రమేష్, సలీమొద్దిన్, కీర్తి కుమార్, నదీమ్, చాంద్, బాబుల్ వర్మ, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

**నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి**

**అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు జక్కుల రాంబాబు**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్12 (అక్షర వెలుగు):** కేంద్రప్రభుత్వం ఢిల్లీలో రైతాంగ ఉద్యమం సమయంలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సంయుక్త కిసాన్ మోర్చా(SKM) జాతీయ కార్యవర్గం ఏప్రిల్ 11 నుండి 17 వరకు వారం రోజులు దేశవ్యాపిత ప్రచార ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో స్థానిక సమస్యలను జోడిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం బూర్గంపాడు మండలం టేకుల చెరువు గ్రామంలో నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జక్కుల రాంబాబు మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధానాలు చేపట్టి కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. 14 నెలల పాటు దేశ రైతాంగం ఢిల్లీ సరిహద్దులకు తరలివచ్చి వీరోచితంగా పోరాడిన ఫలితంగా దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడకుండా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకం ఆడుతున్నాయని విమర్శించారు ఇద్దరూ కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేసేవారే నని పేర్కొన్నారు. వరికి మద్దతు ధర చెల్లిస్తూ వరి పంటను రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని. తునికాకు 50 ఆకుల కట్టకు మూడు రూపాయలు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని ఇతర పనులకు 30 శాతం అదనంగా ఇవ్వాలని, పోడు భూముల సాగు దారులపై ఫారెస్ట్ వారి దాడులను నిలుపుదల చేయాలని, సాగు చేస్తున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని, పెంచిన డీజిల్,పెట్రోల్, గ్యాస్, కరెంటు చార్జీలను తగ్గించాలని, వ్యవసాయ కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించలేని ఎడల ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జక్కుల సతీష్, జక్కుల రామకృష్ణ, మడివి దూలయ్య, నందయ్య, సంపత్, ఎర్రయ్య, రవి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలను వెంటనే తగ్గించాలి, వరి ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి




**పరిగి, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** మంగళ వారం టి పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నియోజకవర్గాల్లో పెరిగిన ధరలకు నిరసనలకు పిలుపు మేరకు డి సి సి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పరిగి బస్ స్టాండ్ వద్ద పెరిగిన పెట్రోల్, డిసెల్ ధరలకు నిరసనగా, వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిలిండర్ ను ముందు పెట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు నిత్యావసర, పెట్రోల్, డిసెల్, గ్యాస్, కరెంట్, ధరలు నియంత్రించకుండ, యాసంగి వరి ధాన్యాన్ని కొనుగోళ్లు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధర్నాలు చేయడం సిగ్గు చేటు వరి ధాన్యం కొనకుండా ఒకరి పై ఒకరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ క్రీడా ఆడుతూ వరి రైతులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి అని మండిపడ్డారు. టీఎస్ ఆర్టీసి ని ప్రైవేట్ పరం కాకుండా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడి కాపాడుకుంటాం.కేంద్రం పెట్రోల్, డీసెల్, ధరలను పెంచడముతో ఈ రోజు అన్ని నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతూ పేదోళ్ల బతుకులు ఛిద్రం అవుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి.. రైతులు పండించిన యాసంగి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి. ప్రపంచ మార్కెట్ లో పెట్రోల్, డీసెల్, ధరలు తగ్గుతుంటే ఇక్కడ మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టాక్స్ పేరిట ప్రజలపై ఎనలేని భారాన్ని మోపోతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వరసగా పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెంచుతుండడంతో ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుంది. దేశంలో 5 రాష్ట్రాలలో ఎన్నికలు ఉండడంతో 137 రోజుల పాటు ఆయిల్ ధరలు పెంచని కేంద్రం ఎన్నికలు పూర్తయి 4 రాష్ట్రాలలో బిజెపి గెలవడంతో తిరిగి పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పెంచడం ప్రారంభించింది. ప్రతి రోజు పెట్రోల్, డిజిల్ ధరలు పెంచింది. గ్యాస్ ధరలు అడ్డగోలుగా పెంచడంతో సామాన్యులు భరించలేని పరిస్థితులు నెలకొన్నాయి. 2014లో 414 రూపాయలు ఉన్న వంట గ్యాస్ ధర సిలెండర్ ధర నేడు 1030 రూపాయలు అయింది. 2014లో పెట్రోల్ 71.41కు లీటర్, డిజిల్ 2014లో 55.49 లీటర్ ఉంది. ప్రస్తుతం పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో అన్ని నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. పెట్రోల్, డిజిల్ పైన పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయి. ప్రస్తుతం 115 రూపాయలకు లీటర్ పెట్రోల్ ఉంటే అందులో 50 రూపాయలు మాత్రమే లీటర్ పెట్రోల్ మిగతా 30 రూపాయలు కేంద్ర ప్రభుత్వం, 35 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పన్నుల రూపంలో వసూలు చేసుకుంటున్నాయి. అలాగే డిజిల్ మీద కూడా దాదాపు 50 రూపాయలకు పైగా పన్నులు వసూలు చేస్తున్నారు. ఇకపోతే గ్యాస్ ధరల విషయంలో కూడా కేంద్రం అడ్డగోలుగా ధరలు పెంచింది. ఈ ఎనిమిది ఏళ్ళలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డిజిల్ లపై పన్నుల భారం మోపి 36 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేశాయి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి పన్నులను తగ్గించుకొని ప్రజలను ధరల భారం నుంచి తగ్గించాలని కోరుతున్నాము. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుంచి విద్యుత్ చార్జీలు పెంచింది. ఏటా 5,800 కోట్ల రూపాయలు భారం మోపుతూ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. ఒకవేళ ప్రభుత్వం కనుక వరి కొనుగోలు విషయంలో పట్టించుకోకపోతే కాంగ్రెస్ పార్టీకి పది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇస్తే ప్రతి గింజ ను కొనుగోలు చేసి రైతులను ఆదుకొని తిరిగి మార్కెట్ చేసి ప్రభుత్వానికి తిరిగి ఇవ్వగలము. అందువల్ల రైతుల నుంచి దాన్యం కొనుగోలు విషయంలో పూర్తి స్థాయిలో ప్రభుత్వం సహకరించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్ చంద్రారెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ రాములు , బి-బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, సీనియర్ నాయకులు ముజీబ్ రెహ్మాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, ఉపాధ్యక్షులు అశోక్, రామచంద్ర రెడ్డి, లాల్ కృష్ణ, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, మండల అధ్యక్షులు పరశురాం రెడ్డి, దోమ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కుల్కచెర్ల అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శులు. జగన్, మాధవ్ రెడ్డి,రాం చంద్రయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జగన్, ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శ్రీనివాస్, కౌన్సిలర్ మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, మహిపాల్, జలీల్, అనంత్ రెడ్డి, ఆంజనేయులు, పట్టణ ఉపాధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ఏజస్, నాగవర్ధన్, ఉప సర్పంచ్ నరేష్, మెయిన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ వ్యవస్థ బలోపేతం

## పది లక్షలతో రిపేర్స్,ఆయుష్ వెల్ నెస్ కేంద్రం దోమ సర్పంచ్ కె. రాజిరెడ్డి



**దోమ, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** ఆయుష్"వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల దోమ మండల సర్పంచుల సంఘము అధ్యక్షులు కె.రాజిరెడ్డి హర్షం వ్యక్త పరిచారు.మంగళవారం దోమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఉన్న పురాతన" యునాని "వైద్యశాల భవనాన్ని పంచాయతీ రాజ్ ఇంజనీర్ మణికుమార్ పరిశీలించి పాత భవన మరమ్మత్తులకు సంబందించిన విషయాలను తెలుసుకున్నారు.యునాని వైద్యులు గాయత్రీ సర్పంచ్ కె.రాజిరెడ్డిలతో కలిసి పరిశీలించారు.పాత భవనానికి మరమ్మత్తులు అలాగే ప్రతి మండల కేంద్రానికి "ఆయుష్ " వెల్ నెస్ సెంటర్ నిర్మాణం గురుంచి సర్పంచ్ రాజిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. పంచకర్మ యోగ కప్లింగ్,తెరపి వంటి సేవలు ప్రజలకు అందనున్నాయని సర్పంచ్ తెలిపారు. ప్రతి వెల్ నెస్ కేంద్రంలో ఇద్దరు యోగ శిక్షకులను కూడా ప్రభుత్వం నియమించనుందని సర్పంచ్ తెలిపారు.అందుకు సంబందించిన వీధి విధానాలు రాగానే పనులు ప్రారంభం అవు తాయని ప్రస్తుతం ఇస్టిమెట్ దశలో ఉన్నాయని ఇంజనీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు బెస్త లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమీషనర్ ఆదేశాలు భేఖాతర్



- కమీషన్ ఆగ్రహించినా సమాచారం ఇవ్వని ""జిల్లా పంచాయతీ అధికారులు""
- మరోసారి రాష్ట్ర సమాచార కమీషన్‌కు మూడు పిర్యాదులు చేసిన బుగ్గారం వాసి
- అసంపూర్తి, పొంతన లేని, సరైన అటేస్టేషన్లు లేని సమాచారం ఇచ్చిన బుగ్గారం పంచాయతీ అధికారులు

**బుగ్గారం, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారులతో పాటు బుగ్గారం మండల పంచాయతీ అధికారులు కూడా ఏకంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలను సైతం భే- ఖాతర్ చేశారని ఆర్టీఐ కార్యకర్త, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులైన బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి ఆరోపించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై నిర్విరామ పోరాటం చేస్తున్న ఆయన మంగళవారం పలువురు గ్రామస్థులతో కలిసి బుగ్గారం గ్రామంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గారం గ్రామ పంచాయతీ లో దుర్వినియోగం అయిన లక్షలాది రూపాయల నిధుల పట్ల తీసుకున్న చట్టపరమైన చర్యలు తెలపాలని జిల్లా పంచాయతీ అధికారులను సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం ఆయన గతంలోనే కోరారు. అలాగే మండల పంచాయతీ అధికారి బుగ్గారం జిపి సందర్శన నివేదికలు, బుగ్గారం గ్రామపంచాయతీ యొక్క ఆర్థిక లావాదేవీల సమాచారం ఇవ్వాలని మండల పంచాయతీ అధికారులను చుక్క గంగారెడ్డి గతంలోనే కోరారు. సకాలంలో వారు సమాచారం ఇవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ను చుక్క గంగారెడ్డి ఆశ్రయించారు. గత మార్చ్ 5న ఈ మూడు కేసులపై సుదీర్ఘ విచారణ జరిపిన రాష్ట్ర సమాచార కమీషన్ సంబంధిత అధికారులపై మండిపడ్డారు. వారం రోజుల లోగా కోరిన పూర్తి సమాచారం ఇవ్వాలని జిల్లా, మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. నేటితో 38 రోజులు గడిచినా జిల్లా పంచాయతీ అధికారులు తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. మండల పంచాయతీ అధికారులు కూడా ఉద్దేశ్యపూర్వకంగా స్థానిక పంచాయతీ కార్యదర్శి పేరుతో పొంతన లేని, అసంపూర్తి, సరైన అటేస్టేషన్లు లేని సమాచారాన్ని పోస్ట్ ద్వారా పంపి చేతులు దులుపుకొన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించి, రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలను సైతం భే - ఖాతర్ చేసిన జిల్లా పంచాయతీ అధికారులపై, మండల పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి రాష్ట్ర సమాచార కమీషన్ కు పిర్యాదు చేశారు. ఈ మూడు కేసుల విషయంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఆర్టీఐ చట్టం ప్రకారం అధికారులకు తగిన జరిమాన కూడా విధించి తాను కోరిన పూర్తి సమాచారం ఇప్పించి తగు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కు చుక్క గంగారెడ్డి మరోసారి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు జిమెయిల్ ద్వారా సోమవారం, రిజిస్టర్ పోస్ట్ ద్వారా మంగళవారం మూడు వేర్వేరు పిర్యాదులను తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కు పంపినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు నక్క చంద్రమౌళి, విడిసి ప్రతినిధులు పెద్దనవేని రాగన్న, కడవేని మల్లయ్య, రాజమల్లు, పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల

## అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



**కరీంనగర్, ఎప్రిల్ 12 (అక్షర వెలుగు):** స్థానిక సంస్థల ఉప ఎన్నికలు గ్రామ పంచాయతీ, ఎం.పి.టి.సి.లు., జెడ్పిటిసిలు, మున్సిపాలిటీ, వార్డు మెంబర్లకు సంబంధించి రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్టోరల్ కు సంబంధించి మండల ప్రజా పరిషత్ లలో, గ్రామ పంచాయతీలలో డ్రాఫ్ట్ పబ్లికేషన్స్ ఓటరు జాబితాను ఫోటోతో సహా గ్రామ పంచాయతి కార్యదర్శులు ఈ నెల 11వ తేదీ నుండి 16 వ తేదీ వరకు నోటీసు బోర్డుపై ఉంచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఎవరికైనా ఎమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వ తేదీ వరకు సరిచేసుకునే అవకాశం ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. మండలాల స్థాయిలో సంబంధిత ఎం.పి.డి.ఓ ద్వారా మార్పులు చేసుకోవచ్చని, జిల్లా పంచాయతి అధికారి ద్వారా అభ్యంతరాలను తొలగించుకోవచ్చని ఆమె తెలిపారు. ఎలక్షన్ నిరంతర కార్యక్రమం కాబట్టి ఓటర్ లిస్టులో పేర్లు నమోదు కానీ వారు వెంటనే నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్,నాంపెల్లి శ్రీనివాస్ బిజెపి పార్టీ, మోహన్ కాంగ్రెస్ పార్టీ, కవ్వంపల్లి అజయ్ సి.పి.ఐ పార్టీ, గోపాల్ రెడ్డి టి.ఆర్.ఎస్. పార్టీ, గడాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో పొంగులేటి పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** మంగళవారం ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రుగొండ మండలంలోని పోకల గూడెం, గానుగపాడు, బెండాలపాడు, గుర్రా యిగూడెం, అయ్యన్న పాలెం, దామరచర్ల, సీతాయిగూడెం గ్రామాల ను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థికసాయాలను అందజేశారు. అదేవిధంగా వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారిని ఓదార్చారు. పలు శుభాకార్యక్రమాలకు హాజరై నూతన వస్త్రాలను బహుకరించారు.

# సహకార పద్ధతిలో పరిశోధనలు కొనసాగాలి !

## డాక్టర్ ఎన్.వి. రంగాప్రసాద్




**కరీంనగర్, ఎప్రిల్ 12 (అక్షర వెలుగు):** పరిశోధన పద్ధతులు అంశంపై ఎస్సారార్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలలో విభిన్న అంశాలపై సదస్సులు జరిగాయి. ఉదయం సమావేశానికి వి.వి. కళాశాల, హైదరాబాదు నుండి ఆచార్య కె.శ్రీనివాస్ రావు ప్రధాన వక్తగా విచ్చేసి పరిశోధనలో గల విభిన్న పద్ధతులను వివరించారు. " పరిశోధనల స్వభావాన్ని బట్టి పద్దతులను ఎంచుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాథమికంగా సేకరించిన సమాచారాన్ని గుణాత్మకంగా మార్చడంలో పరిశోధన పద్ధతులు శాస్త్రబద్దంగా తోడ్పడుతాయన్నారు. ప్రశ్నావలి, సర్వే, ఇంటర్వ్యూ, కేస్ స్టడీ మొదలగు పరిశోధనల పద్ధతుల కోసం పాటించాల్సిన మెలకువల్ని తెలియజేశారు. రెండవ సదస్సులో ప్రధాన వక్తగా కర్నాటక ఆదిచెంచు నగరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. బైరప్ప, పరిశోధనలకు అందించే నిధులపై సమగ్ర సమాచారాన్ని అందించారు. "భారత దేశం స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 0.69% శాతం నిధులను మాత్రమే పరిశోధనల కోసం ఖర్చు చేస్తుందన్నారు. చిన్న దేశాలైన కొరియా, ఇజ్రాయిల్ దేశాలు 3% వరకు ఖర్చు చేసి ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. మౌళికంగా పరిశోధనలు కొనసాగితే మరిన్ని నిధులు ప్రభుత్వం కేటాయిస్తాయన్నారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశానికి శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డా?ఎన్.వి. రంగ ప్రసాద్ ముఖ్య అధితిగా విచ్చేసి కార్యశాల ప్రతినిధులకు మార్గనిర్దేశనం చేశారు. 'మానవాళి మనుగడలో పరిశోధనలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వ్యక్తిగతంగా చేసే పరిశోధనల కంటే సంస్థాగత బాగస్వామ్యంతో చేసే పరిశోధనలు సమాజనికి మేలు చేస్తాయన్నారు. వ్యాపార మరియు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశోధనలు చేపడితే సత్ఫలితాలు దక్కుతాయన్నారు! కళాశాల ప్రధానాచార్యులు డా. కే.రామకృష్ణ అధ్యక్షోపన్యాసంలో మాట్లాడతూ పరిశోధనల కోసం అవకాశాలు విరివిగా నేడు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉన్నత విద్యలో అధ్యాపకులు పరిశోధనలు విద్యార్థులకు సైతం మేలు చేస్తుందన్నారు. ఇందుకు నిరంతరం అధ్యాపకులు పరిశోధన పత్రులను ప్రచురణ కోసం పంపాల్సిందిగా సూచించారు. అనంతరం కార్యశాల నిర్వాహకురాలు డాక్టర్ యం.అర్చన మరియు సహనిర్వాహకులు డాక్టర్ ఇ.కొమురయ్య కార్యశాలకు విచ్చేసిన ప్రధాన వక్తలకు, అతిధులకు శాలువా మరియు జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యశాల కోసం కృషి చేసిన గణితశాస్త్ర అధ్యాపకులు పవన్ కుమార్, ఎలిజబెత్ రాణిలతో పాటు కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు చౌదరీ, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, కృష్ణవేణి,గీత,ప్రశాంత్ తదితర అధ్యాపక బృందాన్ని కళాశాల ప్రధాన చార్యులు అభినందించారు. పాల్గొన్న ప్రతినిధులకు ధృవీకరణ పత్రాలను ముఖ్య అతిధి చేతుల మీదుగా అందించారు.

# గుంతలు పడిన రోడ్డుని మట్టితో మరమ్మతులు చేసిన రామగుండం ట్రాఫిక్ ఎస్సై నాగరాజు



**పెద్దపల్లి, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** గోదావరిఖని లోని 5 ఇంక్లైన్ నుండి 1వ పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చు దారిలో రోడ్డు గుంతలుగా మారడం తో వాహనదారులకు ప్రయాణం చేయుటకు ఇబ్బందులు ఉండటమే కాకుండా ప్రమా దాలు జరిగే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఆదేశాల మేరకు ఎస్సై నాగరాజు ట్రాక్టర్ లతో మట్టి తెప్పించి గుంతలు పడిన చోట మట్టిని నింపి చదును చేయించారు. వాహనాల రకపోకలకు అనువుగా ఉండేలా చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించడమే కాకుండా వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు మా వంతుగా చేయవలసిన కార్యక్రమాలు చేస్తామని మేము ఏం చేసినా ప్రయాణికుల భద్రత కొరకు మాత్రమే అని ప్రజలు కూడా అర్థం చేసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



**కరీంనగర్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** మంగళవారం కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణం కోసం ఎంత మెటీరియల్ వచ్చింది, వచ్చిన మెటీరియల్ తో ఎంత మేరకు పనులు చేపట్టారని అధికారులను, కాంట్రాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం కోటి 60 లక్షల రూపాయల విలువ గల మెటీరియల్ అవసరం కాగా ఇప్పటివరకు 30 లక్షల రూపాయల మెటీరియల్ వచ్చిందని మిగతాది త్వరలో వస్తదని పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్ అండ్ బి ఈఈ అదనపు కలెక్టర్‌కు వివరించగా, వెంటనే మెటీరియల్ తెప్పించి కేబుల్ బ్రిడ్జి కు ఇరువైపుల అప్రోచ్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సాంబశివరావు, డిఈ రవీందర్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రౌడీ షీటర్ దారుణ హత్య



**వికారాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** మాజీ రౌడీ షీటర్ ధారున హత్యకు గురైన సంఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొట్లపల్లి గ్రామానికి చెందిన తలారి అనంతయ్య (44)పొలములో అదే గ్రామానికి చెందిన శ్రీశైలం అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం దుబ్బా మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించడంతో తన పొలంలో నుండి మట్టిని ఎందుకు తరలిస్తున్నారని మాజీ రౌడీషీటర్ తలారి అనంతయ్య వాగ్వాదం చేయడంతో ఈ విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువురిని సముదాయించిన గ్రామ పెద్దల సమక్షంలో ఒక అంగీకారం కుదిరినప్పటికీ ఈ విషయాన్ని పక్కకు పెట్టిన మాజీ రౌడీషీటర్ తలారి అనంతయ్య తనకు రూ, 50వేల రూపాయలు ఇవ్వాలంటూ నిందితుడు శ్రీశైలంను కత్తితో బెదిరించడంతో తనపైనే కత్తితో బెదిరిస్తావ అంటూ తిరగబడ్డ శ్రీశైలం అనే వ్యక్తి రౌడీషీటరును కత్తితో దాడి చేసి దారుణంగా హతమార్చాడు. విషయం తెలుసుకున్న పెద్దేముల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించిన అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నూతనంగా బదిలీపై వచ్చిన తాసిల్దార్‌ని

## మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు

### సర్పంచ్ ఈసం సమ్మయ్య



**ములుగు, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** గొవిందరావుపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బదిలీపై వచ్చినటువంటి ఎం.అర్.ఓ అలెం రాజ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి సన్మానము చేసినా చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య మరియు మోడల్ స్కూల్ చైర్మన్ రేండ్ల సంతోష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఏనుగుల సాంబశివరావు బొడిగా రఘువీర్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేసీఆర్ డ్రామాలకు రైతులు తగిన బుద్ధి చెపుతారు.



## కేసీఆర్ డ్రామాలను ఇక ప్రజలు నమ్మరు.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి.

## పరిగి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగవర్ధన్

**వికారాబాద్, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** కేసీఆర్ ఆడే జిమ్మిక్కులకు కాలం చెల్లింది, ఆట ఆడలేక పాత గజ్జెలు అన్నట్టు, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేసీఆర్ వడ్ల డ్రామాలు తెరమీదికి తెచ్చి మరో అద్భుత నాటకా ప్రదర్శన చేస్తూ కుట్రలను ప్రజలు, రైతులు నమ్మరని పరిగి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగవర్ధన్ తెరాస ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నాగవర్ధన్ మాట్లాడుతూ ఎనిమిదేండ్ల తెలంగాణ రాష్ట్రంలో నియోజక వర్గాల్లో ఇచ్చిన హామీలు అమలుకు చేతకాని పూర్వ రంగారెడ్డి జిల్లా, వికారాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు పార్లమెంటు సమావేశాలు పూర్తి అయిన తరువాత ఢిల్లీలో వడ్ల కొనుగోలు కోసం ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పూర్వ రంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు గోదావరి, క్రిష్ణా నదుల నుండి ప్రాణహిత-చేవేళ్ల, పాలమూరు- రంగారెడ్డి ప్రోజెక్టుల ద్వారా కనీసం ఒక్క ఎకరాకు నీరివ్వని నేతలు కూడా ఢిల్లీ వెళ్ళి వడ్ల రాజకీయ ధర్నాలో పాల్గొనడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. వికారాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు తమ పోరాటం చెయ్యాల్సింది కేంద్రంపైననా లేక ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైన ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పై ననో ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే 2015లో అప్పటి మంత్రి వర్యులు పరిగిలో శంకుస్థాపన చేసిన రైతుబజార్ ఏర్పాటు పనులను ఇప్పటికయినా ప్రారంభించి పూర్తి చేయాలని కేసీఆర్ ను కోరారు. వ్యవసాయ మార్కెట్లలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు, తూకాలలో జరుగుతున్న మోసాలను దళారుల, కమీషన్ ఏజెంట్ల దోపిడీని వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అనంతగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు కావలసిన స్థలం సేకరణ, కళాశాల మరియు ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి రాబోవు విద్యాసంవత్సరం నుండి కళాశాల ప్రారంభమగునట్లు చర్యలు తీసుకోవాలన్నారు. పరిగిలో నిరుద్యోగ పేద విద్యార్థులకు ఉద్యోగాల సాధన కొరకు శాశ్వత ప్రభుత్వ స్టడీ సర్కిల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరిగి, వికారాబాద్ లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు నూతన స్వంత శాశ్వత భవనాల నిర్మాణాలను ప్రారంభించి రాబోవు విద్యా సంవత్సరానికి పూర్తి కి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గానికి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేకపోలేదన్నారు. అనంతగిరి, పాంబండ, రాకంచర్ల ఆలయాల అభివృద్ధికి పాటు పడాలన్నారు. తాండూరు కంది బోర్డు, స్టోన్ క్రషింగ్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతి నిధులను కోరారు. గురుకులాలలో సంపూర్ణంగా శాశ్వత ప్రాతిపదికన అధ్యాపకులను నియమించడంతో పాటుగా గురుకులాలకు స్వంత భవనాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. 2015లో శంకుస్థాపన చేసిన, అసంపూర్ణంగా ఉన్న రాఘవాపూర్-నంచర్ల రోడ్డును త్వరితగతిన పూర్తి కావాలన్నారు. లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు రాబోవు రోజులలో ప్రజల ఆగ్రహానికి గురికాకతప్పదని నాగవర్ధన్ హెచ్చరించారు. తెరాస ప్రభుత్వం ఇలాంటి ఎన్నో హామీలను ఇచ్చి వాటాన్నింటిని నెరవేర్చలేక వడ్ల డ్రామాలకు కుట్రలు చేయడం ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని పరిగి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగవర్ధన్ తెలిపారు.

# పుట్టిన రోజు కార్యక్రమానికి హాజరైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు

## సర్పంచ్ ఈసం సమ్మయ్య




**ములుగు, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** గొవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామము లో తెరాస గ్రామశాక ప్రదానకార్యదర్శి బైకని ఓదెలు మనుమని పుట్టినరోజు కార్యక్రమానికి హజరైన చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య మోడల్ స్కూల్ చైర్మన్ రేండ్ల సంతోష్ తెరాస గ్రామశాక అధ్యక్షులు నామ్ పూర్ణచందర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఏనుగుల సాంబశివరావు బొడిగా రఘువీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బహుజన పూజారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన శివశక్తులు



**ములుగు, ఏప్రిల్ 12 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలో ని బహుజన పూజారుల సంఘం రాష్ట్ర ఇన్చార్జి ఈసం సమ్మయ్య అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి బహుజన పూజారుల సంఘం వ్యవస్థాపకులు ధర్మ సోత్ బాబు రావు గారు ముఖ్య అతిథిగా హాజరై ఈ యొక్క బహుజన పూజారుల హామీలు వెంటనే నెరవేర్చాలని ఇప్పుడు గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం మంత్రివర్గంలో ఉన్న మంత్రులు కొన్ని బహిరంగ సభలో బహిరంగంగా బోనం సాక్షిగామా యొక్క హామీలు నెరవేర్చడం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మీకు నెలకు 5000 శివ శక్తులకు ధూప దీప నైవేద్యాలు కింద అందిస్తామని చెప్పి హామీలిచ్చి ఆహా మీలో ఇప్పుడు తుంగలో తొక్కి బడ్జెట్ లేదని దాటవేసే ప్రకటనలు చేస్తున్నారని ఆయన అన్నారు అనంతరం కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది కలెక్టర్ గారు కూడా సానుకూలంగా స్పందించి యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తాను అని చెప్పి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బహుజన పూజారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షురాలు బోట తిరుపతమ్మ ములుగు జిల్లా లోని అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో శివశక్తులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారని ఏనుగుల సాంబశివరావు రేండ్ల సంతోష్ నర్ర రఘు మరియు శివ శక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ ఉపాధి కార్మికులకు వేతనాలు పెంచాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 12(అక్షర వెలుగు):** బూర్గంపాడు మండలం లోని ఉపాధి పని ప్రదేశానికి వెళ్లి సందర్శించిన జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి పని ఉపాధి కార్మికులకి లేకుండా చేయాలనే కోట్రతో విపరీతమైన భారాలు మోపుతూ 333 (జి ఓ)ని తీసుకొచ్చిన మోడీ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 2 గంటలకు ఫోటో తీసే కార్యక్రమాన్ని రద్దు చేయాలని కొలతలు లేకుండా రోజుకు 6 వందల రూపాయలు వేతనం ఇవ్వాలని మరియు 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేసారు. అదేవిదంగా పని ప్రదేశంలో టెంట్లు వేయాలని గడ్డపలుగు పారలు తట్టలు ప్రభుత్వమే కొని ఇవ్వాలని మంచినీరు సహకారం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులతో మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వంట గ్యాసు 1200 పెరిగింది పెట్రోల్ 120 కి చేరింది డిజిల్115 కి వచ్చింది. మంచి నూనె 200 దాటింది ఇంత ప్రమాదంగా ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పి. గంగయ్య దేగల. ధర్మ దుద్దుకూరు. రమేష్, నాగేశ్వరావు, శ్రీను సాగరు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com